Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 1 | సంచిక : 166 | హైదరాబాద్ | సోమవారం | 26.02.2024 | పేజీలు : 6 | రూ 4/-




## తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్ రెడ్డి

2



## రూ. 2 వేల కోట్ల డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు.. సూత్రధారి సినీ నిర్మాత..

2



## సోలార్ ప్లాంట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**తెలంగాణవీణ, భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం-రామవరం లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ కార్యక్రామానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు సాంబశివరావు, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, మట్ట రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ ప్రియాంక అల, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎండీ బలరాం, భద్రాద్రి జెడ్పీ ఛైర్మన్ చంద్ర శేఖర్ రావు INTUC సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ హాజరైనారు.

## మార్చిలో ఎన్నికల కోడ్.. 'మన్ కీ బాత్' కు మూడు నెలల విరామం..



**తెలంగాణవీణ, జాతీయం :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి చేసే రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' ఎంతో ప్రజాదరణ పొందిన విషయం తెలిసిందే..వచ్చే రెండు, మూడు నెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమానికి మూడు నెలల పాటు విరామం ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. తాజాగా 110వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ఆయన.. గతంలో మాదిరి గానే ఈ మార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు..'ఇప్పటి వరకు నిర్వహించిన 110 ఎపిసోడ్‌లు ప్రభుత్వంతో ఎటువంటి ప్రమేయం లేకుండా నిర్వహించాం. దేశ సామూహిక శక్తి, విజయానికి ఈ ప్రసారం అంకితం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది ప్రజల కార్యక్రమమని, ప్రజల కోసం ప్రజలచే రూపు దిద్దుకుందని అన్నారు. తదుపరి నిర్వహించేది 111వ ఎపిసోడ్ అని.. ఈ సంఖ్యకు విశిష్టత ఉందన్నారు. ఇంతకంటే గొప్ప విషయమేముంటుందని చెప్పారు. ఇదిలా ఉంటే, 2019 సార్వత్రిక ఎన్నికల సమయం లోనూ 'మన్ కీ బాత్' కార్యక్రమానికి విరామం ఇచ్చిన విషయం తెలిసిందే..

## తెలంగాణలో 6 స్థానాలకుగాను బీజేపీ అభ్యర్థుల ఖరారు ?

సికింద్రాబాద్ - కిషన్ రెడ్డి
కరీంనగర్ - బండి సంజయ్
నిజామాబాద్ - ధర్మపురి అర్వింద్
చేవెళ్ల - కొండా విశ్వేశ్వర్ రెడ్డి
భువనగిరి - బూర నర్సయ్య గౌడ్
ఖమ్మం - డాక్టర్ వెంకటేశ్వరరావు.

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** మరి కొన్ని రోజులలో దేశవ్యాప్తంగా లోక్సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో వివిధ పార్టీలు ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తూ ఉన్నాయి. కీలక నేతలంతా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి సత్తాచాటి పరువు నిలుపుకోవాలని బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారు.ఈ నేపథ్యంలో తాజాగా బిజెపి తెలంగాణలో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకి పోటీ చేసే ఆరుగురు అభ్యర్థుల పేర్లు ఖరారు చేసింది.

## సీఎం రేవంత్ అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అన్నడు.. ఇప్పుడు కొందరికే అంటున్నడు : కేటీఆర్



* మా పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు
* మరి కొద్ది రోజులు భరిస్తాం.. తర్వాతా వాళ్లు ఇటుకలతోని కొడితే మేము రాళ్లతోనే కొడతాం
* రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు_ _ _ఆడబిడ్డలకి 2500 ప్రతినెలా ఇస్తామన్నారు.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ ₹4,000 చొప్పున ఇస్తామన్నారు..
* 500 రూపాయలకే సిలిండర్ అన్నడు_ _ _కోటి 24 లక్షల గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయి_ _ _ వాళ్ళందరూ ఎదురుచూస్తున్నారు
* 200 యూనిట్లు ఫ్రీ అని అప్పుడేమో అందరికీ అన్ని ఇస్తాఅన్నాడు, కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారు.
* మన కృష్ణ నది పైన ఉన్న నీళ్లన్ననింటిని కేఆర్ఎంబికి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి
* ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్ తో నడిపిద్దాం

2



## సీబీఐకి లేఖ రాసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

* ఉత్కంఠ
* ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఏం జరుగుతుంది..?
* విచారణకు హాజరు కాలేనన్న ఎమ్మెల్సీ కవిత
* నేడు విచారణకు రావాలంటూ సీబీఐ ఆల్రెడీ నోటీసులు
* కోర్టు కేసును ప్రస్తావించిన కవిత
* హాజరుకాకుంటే ఏం చేస్తారనేది దానిపై చర్చ

2

## సీఎం రేవంత్ రెడ్డి కి హరీష్ రావు బహిరంగ లేఖ



* ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే 'అపాయింటెడ్ డే' అమలు చేయడం గురించి.
* పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలు గురించి.
* 2013 పీఆర్సీ బాండ్స్ పేమెంట్ చెల్లించుట గురించి

## ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్సీ కవిత పర్యటన..

2



## ఎంపీ వద్దిరాజు యాద్రాద్రి దివ్యక్షేత్రం సందర్శన

## జర్నలిస్ట్ శంకర్ పైన జరిగిన హత్యాయత్నం వెనకున్న ది సీఎం రేవంత్ రెడ్డినే – కేటీఆర్

3

## బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

### ఆరుగురు అగ్నికి ఆహుతి..



**తెలంగాణవీణ, జాతీయం :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కౌశాంబి లోని ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం చెందారు. పలువురికి గాయాలయ్యాయి..గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫ్యాక్టరీలో చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. కాగా, ఫ్యాక్టరీలో 15 నుంచి 20 మంది వరకు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. పేలుడు శబ్దం కొన్ని కిలోమీటర్ల మేర వినిపించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అగ్ని ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీలో మంటలు ఎగసి పడుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున స్పాట్ కు చేరుకున్నారు. దీంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమని ఓ పోలీసు అధికారి తెలిపారు. ఈ బాణాసంచా ఫ్యాక్టరీ చాలా కాలం నుంచి టపాసులను తయారు చేస్తోంది. అయితే.. ఫ్యాక్టరీ యాజమాన్యం లైసెన్స్ తీసుకున్నారా లేదా అనే అంశంపై అధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉంది..

## 5 నెలలకే తెలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్..



2

## గ్రూప్-1 వాయిదా అంటూ ప్రచారం.. కీలక ప్రకటన చేసిన అధికారులు..



**తెలంగాణవీణ, ఏపీ బ్యూరో :** గ్రూప్–1 పరీక్ష వాయిదా అంటూ జరుగుతున్న ప్రచారంపై ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ స్పందించారు. 'మార్చి 17న గ్రూప్–1 పరీక్ష యథావిధిగా ఉంటుంది. అభ్యర్థులు వదంతులు నమ్మకండి. పరీక్షలకు సిద్ధం కావాలి. ఇవాల్టి గ్రూప్–2 పరీక్షలకు 4.63 లక్షల మంది హాజరయ్యారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదు. జూన్ లేదా జులైలో గ్రూప్–2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు వెల్లడిస్తాం' అని ఆయన తెలిపారు..

## ఎంపీ వద్దిరాజు యాదాద్రి దివ్య క్షేత్రం సందర్శన



**తెలంగాణవీణ, యాదాద్రి :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి దివ్య క్షేత్రాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర–విజయలక్ష్మీ, ఆప్తమిత్రుడు మరికల్ పోత సుధీర్ కుమార్–సమంతలతో కలిసి యాదాద్రి (యాదగిరిగుట్ట) ఆదివారం ఉదయం దివ్య క్షేత్రాన్ని సందర్శించి శ్రీలక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు,వేద పండితులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర,వారి కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, సుధీర్ కుమార్ తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు కండువాలతో సత్కరించి,ఆశీర్వచనాలు పలికారు,స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న వారిలో సుధీర్ కుమార్ కూతురు అపూర్వ, గంగాభవాని కుమారులు సనవ్, సౌరవ్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అన్నడు..

## ఇప్పుడు కొందరికే అంటున్నడు : కేటీఆర్

**తెలంగాణవీణ, అచ్చంపేట :** అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా అచ్చంపేటలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరి కొద్ది రోజులు భరిస్తామని.. తర్వాత వాళ్లు ఇటుకలతోని కొడితే తాము రాళ్లతోనే కొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతడని ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్‌కి 30 సీట్లు కూడా రాకపోవునన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదని.. లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నాడన్నారు.

**రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు బయటకొస్తున్నయ్..**

లంకె బిందెల కోసం దొంగలు అర్ధరాత్రి తిరుగుతారని.. కానీ సచివాలయంలో రాజకీయ నాయకులు తిరుగరన్నారు. లంకె బిందెలు వెతికే రేవంత్ రెడ్డి పాత బుద్ధులు మళ్లీ బయటకి వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు కోసం మొహాలు చూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు, తాగునీటి గోసలు ప్రారంభమయ్యాయన్నారు. ఇదే మార్పు అంటే అని ప్రశ్నించారు. మిషన్ భగీరథను నిర్వహించే తెలివి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే అధికారంలోకి వస్తామని అనుకోలేదని.. అందుకే అడ్డగోలుగా హామీలు ఇచ్చారని.. అందరికీ అన్ని ఇస్తామన్నారు. అప్పుడేమో అందరికీ అన్ని ఇప్పుడేమో కొందరికి మాత్రమే కొన్ని ఇస్తామంటున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. ఆడబిడ్డలకి రూ.2,500 ప్రతినెలా ఇస్తామన్నారని.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ రూ. 4వేల చొప్పున ఇస్తామని చెప్పారని.. ఎలక్షన్ కమిషన్ లెక్క ప్రకారం.. ఒకటి కాదు రెండు కాదు 1.67 లక్షల మంది ఆడబిడ్డలున్నారన్నారు.

**రూ.500కే సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారు..**

వాళ్లందరి నెలకు రూ.2,500 ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. రూ.500 సిలిండర్ అన్నాడని.. 1.24కోట్ల గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని.. వాళ్లంతా సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

200 యూనిట్లు ఫ్రీ అని అప్పుడేమో అందరికీ అన్ని ఇస్తా అన్నాడని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని మండిపడ్డారు. వందరోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇద్దాం అనుకున్నామని.. శ్రీకృష్ణుడు శిశుపాలుడి 100 తప్పులు లెక్కపెట్టినట్లు ఆగుదామనుకున్నాం కానీ.. కానీ తొలి అసెంబ్లీ సమావేశంలోనే బీఆర్ఎస్ పార్టీపై, తమపై, పార్టీ అధినేతపై అడ్డగోలుగా విమర్శలు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి పదవులు ఆశించకుండా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారన్నారు. వారందరికీ భవిష్యత్తు పైన భరోసా ఉంది నమ్మకం ఉన్నదన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలను ఒక్క సంవత్సరం కాపాడుకుంటే ఆ కార్యకర్తలే నాయకులను కాపాడుకుంటారన్నారు.

**తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆరే..**

వచ్చిపోయే ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ఒక్కరేనన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరన్నారు. మోదీ హవా లేదని.. ఏం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని ప్రధాని మోదీ గురించి మనమెందుకు ఆలోచించాలన్నారు. కృష్ణానదిపై ఉన్న నీళ్లన్నింటిని కేఆర్ఎంబీకి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. నల్లగొండలో పార్టీ మీటింగ్ పెడితే దెబ్బకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేఆర్ఎంబీకి ఇయ్యలేనని తీర్మానం పెట్టిండన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. అందుకే ఏ రోజు అయినా ఈ గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడబడతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి పూర్వవైభవాన్ని సాధించుకుందామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్‌తో నడిపిద్దామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మళ్లీ గెలిపిస్తారన్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు.

# సీబీఐకి లేఖ రాసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా చేర్చుతూ కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవల నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత సీబీఐకి లేఖ రాశారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని లేదా ఉపసంహరించుకోవాలని ఆమె కోరారు. ఒకవేళ తన నుంచి సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరవ్వడానికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా చేర్చుతూ కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఇటీవల నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత సీబీఐకి లేఖ రాశారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని లేదా ఉపసంహరించుకోవాలని ఆమె కోరారు. ఒకవేళ తన నుంచి సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరవ్వడానికి అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ముందే నిర్ణయించిన కార్యక్రమాలు ఉన్నందున ఈ నెల 26న విచారణకు హాజరుకావడం తనకు సాధ్యంకాదని ఆమె చెప్పారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. 2022 డిసెంబరులో అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీషర్(ఐవో) ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారని ఆమె ప్రస్తావించారు.గతంలో జారీ చేసిన సెక్షన్ 160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందని, సెక్షన్ 41ఏ కింద ఎందుకు?, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదని కవిత వ్యాఖ్యానించారు. నోటీసులు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తోందని ఆమె పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. ''నాకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగిస్తుంది. ఇది నా ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుంది. సీబీఐ చేస్తున్న ఆరోపణల్లో నా పాత్ర లేదు. పైగా కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈడీ నోటీసులు జారీ చేయగా నేను సుప్రీంకోర్టును ఆశ్రయించాను. ఆ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. నన్ను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో హామీ సీబీఐకి కూడా కూడా వర్తిస్తుంది'' అని కవిత లేఖలో పేర్కొన్నారు. గతంలోనూ సీబీఐ బృందం హైదరాబాద్‌లోని నా నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించాను. నియమనిబంధనలను కట్టుబడి ఉండే దేశ పౌరురాలిగా సీబీఐ దర్యాప్తునకు ఎప్పుడైనా తప్పకుండా సహకరిస్తాను. కానీ 15 నెలల విరామం తర్వాత ఇప్పుడు పిలవడం, సెక్షన్లను మార్చడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నాకు మా పార్టీ కొన్ని బాధ్యతలు అప్పగించింది. రానున్న ఆరు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం, సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రానున్న 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటాను. ఈ రీత్యా ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేను. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జారీ చేసిన నోటీసులను నిలిపివేతకు పరిశీలించండి'' అని కవిత్ పేర్కొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి

## - జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

* మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి
* న్యాయవాదులు దీనిపై దృష్టి సారించాలి
* సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. నరసింహ సూచన
* న్యాయవ్యవస్థపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు
* న్యాయమూర్తులు తీర్పుల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండాలి
* రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్
* జిల్లా కోర్టు కాంప్లెక్స్ భవన సముదాయానికి



శంకుస్థాపన చేసిన న్యాయమూర్తులు

* రూ.99.20 కోట్లతో కోర్టు భవనాల నిర్మాణం

**తెలంగాణవీణ, విజయనగరం :** వివాదాల పరిష్కారం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించిన వారు సంవత్సరాల తరబడి న్యాయం కోసం వేచిచూడాల్సిన అవసరం లేకుండా మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రయత్నించాల్సి వుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ అన్నారు. మారుతున్న పరిస్థితుల్లో మనదేశం ప్రపంచ లీడర్‌గా రూపొందుతోందని, దీనిని దృష్టిలో వుంచుకొని న్యాయవ్యవస్థలోనూ మార్పులు రావలసి వుందన్నారు. న్యాయం కోసం సుదీర్ఘకాలం పాటు వేచిచూడాల్సిన పరిస్థితుల్లో మార్పు రావాలన్నారు. మధ్యవర్తిత్వంపై దృష్టిపెట్టి వివాదాల పరిష్కారంలో మెళకువలను న్యాయవాదులు తెలుసుకోవాలన్నారు. అన్నదమ్ముల మధ్య ఏర్పడిన ఆస్తి వివాదం పరిష్కారం కావాలన్నా, భార్యాభర్తల మధ్య స్పర్థలు ఏర్పడితే వారు విడిపోవాలనుకున్నా అటువంటి సమస్యల పరిష్కారం కూడా 20 ఏళ్లు అవసరమా అనేది ఆలోచించాల్సి ఉందన్నారు. పాత జిల్లా కోర్టు ఆవరణలో నిర్మించనున్న జిల్లా కోర్టు కాంప్లెక్స్ నూతన భవన సముదాయానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో కలసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణానికి రూ.99.20 కోట్లను మంజూరు చేసింది. 6.58 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్ కాకుండా ఆరు అంతస్థుల్లో ఆధునిక వసతులతో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో యీ భవనాలను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువతీయువకులు జిల్లా కోర్టుల్లో తమ వృత్తిని ప్రారంభించేలా సీనియర్ న్యాయవాదులు వారిని ప్రోత్సహించాల్సి వుందన్నారు. విజయనగరంలో నూతన కోర్టు భవనాల ద్వారా మంచి వసతులు సమకూరనున్నాయని, వీటిని వినియోగించుకొని న్యాయవాదులు తమ వృత్తిలో సంతోషాన్ని పొందుతూ సమాజానికి సేవలు అందించాలన్నారు. ఈ ప్రాంతాన్ని గతంలో పరిపాలించిన వారు వేసిన విద్యా పునాదుల కారణంగా ఇక్కడి నుంచి ఎందరో కవులు, రచయితలు, విద్యావేత్తలు ఉద్భవించారని పేర్కొన్నారు. తీర్పులు నిష్పక్షపాతంగా ఉండాలి : రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలు న్యాయవ్యవస్థపై ఎన్నో ఆశలు కలిగి ఉన్నారని, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేలా న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా న్యాయవ్యవస్థను నిలపాల్సి వుందన్నారు. న్యాయస్థానంకు శంకుస్థాపన అంటే సాదాసీదా భవనానికి శంకుస్థాపన కాదని, న్యాయానికి ఒక కోవెల వంటిదని పేర్కొన్నారు. ఇక్కడ చేపడుతున్న కోర్టు భవనాల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్రంలోని కోర్టుల్లో మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.186 కోట్లు కేటాయించి ఇందులో తొలివిడతగా రూ.45 కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.30 అందజేసిందని, మొత్తం రూ.75 కోట్లలో రూ.50 కోట్ల మేరకు పాత పనులకు బిల్లులు చెల్లించామన్నారు. మిగిలిన రూ.20 కోట్లను మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి వుందన్నారు. విజయనగరం ప్రాంత చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా ఇక్కడి న్యాయస్థానాల భవనాలకు ఆకృతులను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక శ్రద్ధతో రూపొందించారని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరుకోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరాం సహా పలువురు న్యాయమూర్తులు తోడ్పాటు అందించారని చెప్పారు రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరాం మాట్లాడుతూ ఈ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయికళ్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి. ఎన్.తమ్మన్నశెట్టి, రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా రామారావు తదితరులు మాట్లాడారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ మాట్లాడుతూ న్యాయాధికారుల సహకారంతో చిన్నపిల్లలపై అత్యాచారాలకు సంబంధించిన పోక్సో కేసులు త్వరితంగా పరిష్కరించి నిందితులకు శిక్ష పడేలా చేయగలుగుతున్నట్టు చెప్పారు. జిల్లా కోర్టు భవనాలను రెండేళ్ల వ్యవధిలో నిర్మాణం పూర్తిచేసేలా జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ దంపతులను, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టు న్యాయవాదులు, న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, రోడ్లు భవనాలశాఖ పర్యవేక్షక ఇంజనీర్ విజయరత్నం, ఇ.పి.డి.సి.ఎల్. ఎస్.ఇ. లక్ష్మణరావు, రోడ్లు భవనాలశాఖ ఇ.ఇ. వెంకటరమణ, డి.ఇ. శ్రీనివాస్, ఇ.పి.డి.సి.ఎల్. ఇ.ఇ. హరి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు నక్సలైట్లు మృతి..



**తెలంగాణవీణ, జాతీయం :** ఛత్తీస్‌గఢ్ లోని కాంకేర్ జిల్లాలో ఆదివారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నక్సలైట్లు మరణించారని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.. కోయలిబెడ ప్రాంతం లోని అడవిలో డ్రిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సంయుక్తంగా నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టినట్లు కాంకేర్ పోలీస్ సూపరింటెండెంట్ ఇందిరా కళ్యాణ్ ఎలెసెలా తెలిపారు. ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఇప్పటివరకు ముగ్గురు నక్సలైట్ల మృతదేహాలు, రెండు ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని, ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు..

# రూ. 2 వేల కోట్ల డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు.. సూత్రధారి సినీ నిర్మాత..

**తెలంగాణవీణ, జాతీయం :** దేశంలో మరో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టయ్యింది. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్ ను అధికారులు ఛేదించారు..ఈ వ్యవహారంలో తమిళనాడు లోని ఓ ప్రముఖ సినీ నిర్మాత కీలక సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడు పరారీ ఉన్నట్లు తెలుస్తోంది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఢిల్లీలో అరెస్టు చేశారు. వీరి నుంచి 50 కిలోల సూడోపెడ్రిన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెట్‌వర్క్ భారత్ సహా, మలేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లకు విస్తరించినట్లు వెల్లడించారు.

# తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె. శ్రీనివాస్ రెడ్డి

**మీడియా అకాడమీ ఛైర్మన్ నియామకంపై ఉత్తర్వులు జారీ**
**రెండేళ్ల పాటు పదవిలో ఉండనున్న శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా సీనియర్ పాత్రికేయుడు కె.శ్రీనివాస్ రెడ్డిని నియమించింది. ఈ నియామకంపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎమ్.హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవికి కేబినెట్ హోదా ఉంటుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ పదవిలో కె.శ్రీనివాస్ రెడ్డి రెండేళ్ల పాటు కొనసాగుతారు. శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం ప్రజాపక్షం పత్రిక సంపాదకుడిగా పనిచేస్తున్నారు. ఆయన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) అధ్యక్షులుగా ఉన్నారు

సీనియర్ పాత్రికేయులు కే. శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ప్రెస్ అకాడమీ/ మీడియా అకాడమీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్ సంఘ నేతలు..



# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

**కవితకు ఘనస్వాగతం పలికిన ముంగండ గ్రామ ప్రజలు**

**తెలంగాణవీణ, ఏపీ బ్యూరో :** ముంగండ పి గన్నవరం మండలం ముంగండ గ్రామంలో 400 సంవత్సరాల చరిత్రకలిగిన గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోనసీమలోని అత్యద్భుత ఆలయంగా పునఃప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ముత్యాలమ్మ అమ్మవారి దయ ముంగండ గ్రామస్తులపైన అలాగే ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల పైన కచ్చితంగా ఉంటుందని రెండు రాష్ట్రాలు అమ్మవారి దయవల్ల అభివృద్ధి చెందుతాయని కవిత అన్నారు.ముంగండ గ్రామం ఎంతో ఘన చరిత్ర కలిగిన గ్రామమని కవిత చెప్పారు.


# 5 నెలలకే తెలుగు గిన్నిస్ బుక్ అఫ్ రికార్డ్..

**తెలంగాణవీణ, రాజన్న జిల్లా:** పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న నానుడి ఆ చిన్నారికి అక్షరాలా సరి పోతుంది. కేవలం ఐదు నెలల వయసు లోనే అద్భుతమైన జ్ఞాపక శక్తిని ప్రదర్శిస్తూ అందరి నోట ఔరా అనిపిస్తోంది. అమ్మ అని పలకడం కూడా రాని చిట్టి వయసులో 70కి పైగా వస్తువులను గుర్తించి అందరి ప్రశంసలు అందు కోవడమే గాక, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లు చోటు కూడా సంపాదించింది ఆ చిన్నారి..రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన వేముల సాగర్-సౌమ్య ల కూతురు సంవేద్య కి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. అమ్మా, నాన్నలను గుర్తించడమే కష్టమైన వయసులో 70కి పైగా కేటగిరీ లలో వస్తువులను గుర్తించడం ద్వారా సంవేద్య తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులను ఆకట్టుకుంది.చిన్నారి ప్రతిభకు అబ్బుర పడిన ప్రతినిధులు బంగారు పతకంతో సన్మానించడమే కాకుండా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదు చేశారు. పాప రంగులను గుర్తించడం చూసి వివిధ రకాల కేటగిరీలో వస్తువు లను చూపించడం ద్వారా వాటిని గుర్తించేలా ప్రాక్టీస్ చేయించామని తల్లిదండ్రులు తెలిపారు.తమ చిన్నారి పేరు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు..

# ఆ పార్టీలో అవమానం భరించలేక కాంగ్రెస్ లోకి.. పొన్నం కీలక వ్యాఖ్యలు

* కాంగ్రెస్ పార్టీలో చేరిన జిహెచ్‌ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు.
* టిఆర్ఎస్ పార్టీ కోసం 24 సంవత్సరాలు కష్టపడ్డ వారిని కాకుండా పార్టీకి సంబంధం వ్యక్తులను పదవులు కట్టబెట్టడం సరికాదని వారు మంచి నిర్ణయం తీసుకున్నారు..
* తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అమరుల త్యాగాలపై ప్రభుత్వము ఏర్పాటు చేసుకొని తెలంగాణ ఉద్యమకారులను విస్మరించింది..
* తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలందరిని సంక్షేమ అభివృద్ధి వైపు నడిపించేందుకు కట్టుబడి ఉంది..
* రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల ఆధారంగా ఏర్పడింది..
* బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అవమానాన్ని భరించలేక కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు వస్తున్నారు.
* కాంగ్రెస్ పార్టీలో ప్రతి నాయకుడికి సముచిత స్థానం ఉంటుంది..





**తెలంగాణవీణ, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అవమానాన్ని భరించలేక కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు వస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన జిహెచ్‌ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అమరుల త్యాగాలపై ప్రభుత్వము ఏర్పాటు చేసుకొని తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలందరిని సంక్షేమ అభివృద్ధి వైపు నడిపించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల ఆధారంగా ఏర్పడిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అవమానాన్ని భరించలేక కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి నాయకుడికి సముచిత స్థానం ఉంటుందన్నారు.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు కారు దిగి హస్తం పార్టీలో చేరారు. తాజాగా జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అధినేత కేసీఆర్‌కు రాజీనామా లేఖ పంపారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థ తెలంగాణ ట్రేడర్స్ సెల్ అధ్యక్ష పదవికి కూడా శోభన్‌రెడ్డి రాజీనామా చేశారు. టీఆర్ ఎస్ ఆవిర్భావం నుంచి మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉంటూ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. తార్నాకలో టీఆర్ఎస్ జెండా రెపరెపలాడింది తామేనని అన్నారు. అప్పటి నుంచి తెలంగాణవాదులుగా కొనసాగుతూ రాష్ట్రం ఏర్పడ్డాక తమకు గుర్తింపు వస్తుందని భావించి 2020లో జరిగే జీహెచ్‌ఎంసీ ఎన్నికలలోగా మేయర్ పదవిని కోరితే కేసీఆర్‌కు డిప్యూటీ మేయర్ పదవిని కేటాయించారు. ఆ తర్వాత భర్త శోభన్‌రెడ్డికి ఉప్పల్ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని కోరగా.. కేటాయించలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
హైదరాబాద్

# ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సదస్సుకు హాజరుకావాలని (డీ వై ఎఫ్ ఐ, పీవైఎల్,యువ జన సమితి) రాష్ట్ర బాధ్యులకు ఆహ్వానం:

**తెలంగాణ వీణ, కాప్రా :** అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 28న వరంగల్, ఎల్. బి కళాశాల జయసేన ఆడిటోరియంలో వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా నినాదంతో ఏ ఐ వై ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా "దేశ పాలకుల విధానాలు – నేటి యువత కర్తవ్యం" అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు,ఈ సదస్సుకు అతిథిగా హాజరై, సందేశాన్ని ఇవ్వాలని డీ వై ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్,పీ వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీఎల్. ప్రదీప్, యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా, పీ వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ లకు ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర బృందం విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ 8 దశాబ్దాల స్వాతంత్ర్యంలో కేంద్ర ప్రభుత్వం యువత శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేశాయన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిందని నేషనల్ సర్వే ఆర్గనైజేషన్లు లెక్కలు చెబుతున్నాయని, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న వినాశకర ఆర్థిక విధానాల ఫలితంగా చదువుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదన్నారు. డిగ్రీలు, పి.జి.లు, పిహెచ్.డి.లు, బి.టెక్, ఎం.టెక్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., లా కోర్సులు చదివినవారు కూడా చివరకు రైల్వే గ్యాంగ్మెన్ ఉద్యోగాలకు,పోలీస్ కానిస్టేబుల్, హోమ్ గార్డ్ ఉద్యోగాలకు లక్షల్లో పోటీపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉద్యోగాలులేక, ఉపాధి అవకాశాలులేక వలసలు పోయే వారు కొందరైతే, మరికొంతమంది నిరాశ, నిస్పృహలతో డ్రగ్స్, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తుమందులకు బానిసలవుతున్నారన్నారు. దేశానికి గొప్ప సంపదగా నిలవాల్సిన యువశక్తిని ప్రభుత్వాలు నేరస్థులుగా, ఉగ్రవాదులుగా, విచ్ఛిన్నకారులుగా మారుస్తున్నారని, తద్వారా రాజకీయాలపట్ల విముఖత కలిగేటట్లు యువతను తయారుచేస్తూ సంఘవిద్రోహ శక్తులు, అవినీతిపరులు, దోపిడీదారులు రాజకీయాల్లోకి ప్రవేశించి దేశాన్ని, ప్రజలను దోచుకుతింటున్నారని ధ్వజమెత్తారు. మతోన్మాద రాజకీయాలు, కార్పొరేట్ రాజకీయ కబంధ హస్తాల్లో చిక్కుకున్న దేశ భవిష్యత్తును నవయవ్వనంతో తొణికిసలాడే యువత సరికొత్త భారతాన్ని నిర్మించడానికి ముందుకు రావాలని ఏ ఐ వై ఎఫ్ ఈ సదస్సు ద్వారా పిలుపునివ్వబోతున్నదని వారు స్పష్టంచేశారు. గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు నరేంద్ర మోదీ ప్రభుత్వ కాషాయీకరణను జతచేసి వీటిని వేగంగా అమలుచేయుటకు కేంద్ర ప్రభుత్వం "జాతీయ విద్యా విధానం – 2020" ప్రవేశపెట్టి అమలుచేస్తున్నదని, విద్యార్థుల మెదళ్ళను మొద్దుబార్చి, విద్వేషపు మత్తులో ముంచుటకు అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి చొప్పించి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని,అందుకే పాఠ్యపుస్తకాలలో శాస్త్రీయ ప్రజాస్వామ్య అంశాలను తొలగిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజకీయ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, రాజకీయ పార్టీల పై చేస్తున్న కక్ష సాధింపు చర్యలను దేశ ప్రజలంతా తిప్పికొట్టాలని, విభజించు పాలించు అనే నినాదంతో పబ్బం గడపాలనే మోడీ దుష్ట నీచ రాజకీయాలకు, మత రాజకీయాలకు వ్యతిరేకంగా భారతదేశ యువత ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.




# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ, కాప్రా :** కాప్రా సర్కిల్ కుషాయిగూడ నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను ఎంతగానో దోహదపడుతాయని ప్రతి కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీసీ కెమెరాలు దాత మంత్రి లక్ష్మణ్, కాలనీ అధ్యక్షులు బండి నర్సింగ్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ ఆర్ అప్పారావు , డైరెక్టర్ తిరుపతి యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ విజయభాస్కర్ , జాయింట్ సెక్రెటరీ విష్ణు సాయి ప్రసాద్ , సాయికుమార్ గౌడ్ ,జగన్మోహన్ రెడ్డి , కాలనీ వాసులు రామ్ బ్రహ్మం, లక్ష్మీకాంతయ్య, శ్రీశైలం , నరేందర్ రెడ్, రవీందర్ రెడ్డి, గోపాల్ యాదవ్, సయ్యద్ సాదిక్ , యాదగిరి , వెంకటేష్ , కర్ణాకర్, సాయి , వెంకటేష్ , టీఆర్ఎస్ నాయకులు వేమూరి మహేష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు డప్ప గిరిబాబు, సారా అనిల్, తాలా వెంకటేష్ గౌడ్, సాయికిరణ్ గౌడ్ ,సందీప్ లు పాల్గొన్నారు





# మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలి ...

**నియామక ఉత్తర్వులు రద్దు చేయాలి**
**టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్**

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా, మళ్లీ గతంలో చైర్మన్ గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి కి అవకాశం ఇవ్వడం సరి కాదనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చైర్మన్ గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డికి మళ్ళీ అవకాశం ఇవ్వడంతో కొత్త వారు అవకాశం కోల్పోయారని అన్నారు. ఒకవైపు రాష్ట్రంలో కుల జన గణన చేస్తూనే, 93 శాతం జనాభా ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లకు అవకాశం ఇవ్వకపోవడం కూడా సరైంది కాదన్నారు. రాష్ట్రంలో పత్రికలు చదువుతున్నది, చానళ్లు చూస్తున్న మెజారిటీ ప్రజలు, మీడియాలో మెజారిటీగా పనిచేస్తున్నా వారు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన జర్నలిస్ట్ లేనని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో బ్రాహ్మణ కులానికి చెందిన దేవులపల్లి అమర్ కు, రెడ్డి కులానికి చెందిన శ్రీనివాస్ రెడ్డికి, వైశ్య కులానికి చెందిన తిరుమలగిరి సురేందర్ కు, టిఆర్ఎస్ ప్రభుత్వం బిసి కులానికి చెందిన అల్లం నారాయణకు అవకాశం కల్పించాయని అన్నారు. మరి మైనార్టీ లు, ఎస్సీ లు, ఎస్టీ లకు అవకాశం రావాల్సి ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ నియామకం రద్దు చేసి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియచేస్తామని ఆయన ప్రకటించారు.

# మౌలాలీలో జైతున్ అరేబియన్ రెస్టారెంట్ ప్రారంభం...

**తెలంగాణవీణ, మల్కాజిగిరి :** వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించినప్పుడే ప్రజాధరణ పొందుతారని మల్కాజిగిరి సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. మౌలాలీ కామన్ సమీపంలో ఏర్పాటు చేసిన 'జైతున్ ది రాయల్ అరేబియన్ మండీ రెస్టారెంట్ 'ను మల్కాజిగిరి ట్రాఫిక్ సీఐతో కలిసి ప్రారంభించారు. నాణ్యమైన , రుచికరమైన ఆహారపదార్థాలను అందించినప్పుడే ప్రజల ఆధరణ పొందడం సాధ్యమన్నారు. రుచి, సుచితో బోజన ప్రియులకు అందుబాటులోకి వచ్చిన రెస్టారెంట్లే మనుగడ సాధించగలవని అభిప్రాయపడ్డారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు గున్నాల సునీత యాదవ్, ఉరవల్లి శ్రావణ్ కుమార్ , నిర్వహకులు ఖాలీక్, షేక్ మహమ్మద్ జావేద్, సయ్యద్ మాజిద్ హుస్సేన్, మైనార్టీ నాయకులు బద్రుద్దీన్, ఎండీ ఇబ్రహీం అలీ, బాగ్యాద్ రావు, గున్నాల శేఖర్ యాదవ్ లతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ శంకర్ పైన జరిగిన హత్యాయత్నం వెనకనున్నది సీఎం రేవంత్ రెడ్డినే - కేటీఆర్

**కొడంగల్ లో జరుగుతున్న రైతుల భూకబ్జాల పైన నిజాలు వెల్లడించినందుకే శంకర్ పైన దాడి**
**భవిష్యత్తులో శంకర్ కి హాని జరిగితే పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి వహించాల్సి వస్తుంది..**
**జర్నలిస్ట్ శంకర్ ను తుర్కయంజాల్ లోని ఆయన ఇంటిలో పరామర్శించిన కేటీఆర్ మరియు BRS పార్టీ సీనియర్ నాయకులు..**
**శంకర్ పై జరిగిన దాడి విషయంలో పోలీస్ అలసత్వాన్ని, ప్రభుత్వ పక్షపాత వైఖరిని ప్రధాన ప్రతిపక్షంగా ఎండగడతామని హెచ్చరించిన కేటీఆర్..**

**తెలంగాణవీణ, హైదరాబాద్ :** కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడిన జర్నలిస్టు శంకర్ ను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు, ఆయనపై జరిగిన దాడికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టు శంకర్ పైన ఎట్లాంటి హాని జరిగినా దాని పూర్తి బాధ్యులు రేవంత్ రెడ్డి అవుతారని కేటీఆర్ హెచ్చరించారు. కొడంగల్ లో రైతులకు సంబంధించిన భూముల కబ్జాల విషయాన్ని బయటకు తీసుకువచ్చినందుకే జర్నలిస్టు శంకర్ పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. నిజాలను నిర్భయంగా బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న శంకర్ పైన, రాజ్యాన్ని అడ్డుపెట్టుకొని, పోలీసులను అడ్డుపెట్టుకొని అంతమొందించాలన్న ఈ ప్రభుత్వ ప్రయత్నం అదృష్టవశాత్తు విఫలమైందన్నారు. భవిష్యత్తులో శంకర్ పైన దాడులకు తెగబడితే ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. శంకర్ పైన పకడ్బందీగా గత కొద్ది రోజులుగా రెక్కి నిర్వహించి మరీ పదుల సంఖ్యలో వచ్చిన కాంగ్రెస్ గుండాలు ఆయనను అంతమొందించే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థానికులు, సీసీ కెమెరాల సాక్ష్యంగా ఉండడంతో వారి కుట్ర ఫలించలేదన్నారు. శంకర్ లేవనెత్తుతున్న ప్రశ్నలను తట్టుకోలేకనే ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయన పైన దాడికి తెగబడిందని ఆరోపించారు. శంకర్ ను అంతమొందించేందుకు భౌతికంగా దాడి చేసినా, స్థానిక పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయకుండా అలసత్వం పక్షపాతం చూపించారన్నారు. పోలీసుల పక్షపాత వైఖరిపైన ప్రధాన ప్రతిపక్షంగా అవసరమైన కార్యాచరణ చేపడతామన్నారు. ఈ విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాష్ట్ర డిజిపిని కేటీఆర్ కోరారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంపైన అడ్డగోలుగా మాట్లాడినా, ప్రభుత్వంపైన అనేక అసత్య ప్రచారాలు చేసినా, పది సంవత్సరాలపాటు ప్రభుత్వంలో ఉన్న ఏనాడు కూడా భౌతిక దాడులకు పాల్పడలేదని కేటీఆర్ గుర్తు చేశారు. జర్నలిస్టు శంకర్ ను అంతమొందించే ప్రయత్నం చేసినా, గతంలో మాట్లాడిన జర్నలిస్టు సంఘాలు ఈరోజు మౌనంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అయితే ఈ రోజు జర్నలిస్టు శంకర్ కి జరిగిన పరిస్థితి, రేపు అందరూ జర్నలిస్టులకు జరిగే ప్రమాదం ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వ అణచివేత చర్యలపైన స్పందించాలని విజ్ఞప్తి చేశారు. తుర్కయంజల్ లోని శంకర్ ఇంటికి వెళ్లిన కేటీఆర్, ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు శంకర్ని పరామర్శించి భరోసాని ఇచ్చారు.

# వైద్య సేవలు అందించడం అభినందనీయం– కౌన్సిలర్ పంగ హరిబాబు




**తెలంగాణవీణ, కీసర :** నిరంతరం నిరుపేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ పంగ హరిబాబు అన్నారు. జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో 100 వ మెడికల్ క్యాంపు ను నాగారం మున్సిపల్ కౌన్సిలర్ పంగ హరిబాబు ఆదివారం చక్రిపురం చౌరస్తాలోని శ్రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపి, షుగర్ పేషెంట్స్ కోసం నిరంతరం జెవివి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దాదాపు 200 మందికి డాక్టర్ల సూచనల మేరకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యాసాగర్ (హెల్త్ అడ్డా)ఎం.జయరాజ్, మనోహర్, మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ జీకే రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు పి. నాగరాజు, ఎం. శ్రీనివాస్, శేషు, వెంకటరమణ, వెంకట రామయ్య, నాగేశ్వరరావు, జెన్నీ షా, శివ శంకర్ రెడ్డి, నాగేశ్వరరావు, శివప్రసాద్, శ్రవణ్ కుమార్, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులం పాట ఆడియో ఆవిష్కరణ



**తెలంగాణ వీణ /సూరారం :** సామాజిక, సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగరాజు రంగారావు రచించిన భారతీయులం మేము భారతీయులం పాట ఆవిష్కరణ కార్యక్రమం సూరారం కాలనీ లోని శ్రీ వాసుదేవ ఆశ్రమంలో తేది 25-02-2024, ఆదివారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, హాస్యబ్రహ్మ డా. శంకరానారాయణ, విశిష్ట అతిథులుగా నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్, ప్రముఖ కవయిత్రి, ఆధ్యాత్మిక వ్యాఖ్యాత రంగరాజు పద్మజ లు హాజరయ్యారు.

# ప్రెస్ అకాడమీ చైర్మెన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం.. మోతె వెంకట్ రెడ్డి

**తెలంగాణవీణ, కాప్రా :** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ గా కే.శ్రీనివాస్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల టీయూడబ్లూజే రాష్ట్ర నాయకుడు, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు మోతె వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సుమారు ఐదు దశాబ్ధాలుగా జర్నలిస్టు వృత్తిలో నీతి నిజాయితీ లకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నా రని తెలిపారు. ఈ పదవి అనేది ఆయనకున్న సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవంగా భావించాలని అన్నారు. గత పదేళ్లుగా అన్యాయానికి గురవుతున్న జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి హయాం లో తప్పకుండా న్యాయం జరుగుతుందని వెంకట్ రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు.

# కబడ్డీకి కొత్త వెర్షన్ గురూ!

## - మోడ్రన్ కబడ్డీ లాంఛనంగా ప్రారంభం






**తెలంగాణవీణ, హైదరాబాద్ :** దేశంలో అతిపురాతన గ్రామీణ క్రీడ అయిన కబడ్డీకి కొత్త వెర్షన్ వచ్చేసింది. మోడ్రన్ కబడ్డీ పేరుతో కొత్త సొబగులు అద్దుకుంది. హైదరాబాద్ దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కుంభం రాంరెడ్డి ఈ మోడ్రన్ కబడ్డీని రూపొందించారు. తనకున్న సుదీర్ఘ అనుభవంతో ఈ మోడ్రన్ కబడ్డీకి రాంరెడ్డి రూపకల్పన చేశారు. అంతేకాదు.. మోడ్రన్ కబడ్డీ మీద దేశవ్యాప్తంగా అధ్యయనం చేసి డాక్టరేట్ కూడా సాధించారు. ఈ క్రమంలోనే మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేరుతో ఆ క్రీడను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారు.

దోమల్‌గూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ కొత్త కబడ్డీ క్రీడకు అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమం కాలేజీ ఆవరణలో అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈ మోడ్రన్ కబడ్డీ క్రీడను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు వందేళ్ల చరిత్ర కలిగిన దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ఎంతోమంది పీఈటీలను అందించిందని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో, కాలేజీల్లో ఖాళీగా ఉన్న పీఈటీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మారిన కాలానికి అనుగుణంగా సులభతరంగా ఆడేలా మోడ్రన్ కబడ్డీని రూపొందించిన డాక్టర్ కుంభం రాంరెడ్డిని అభినందించారు. మోడ్రన్ కబడ్డీ క్రీడ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ శారీరక ధారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

క్రీడాకారులకు ఆటను మరింత సులభతరం చేసేందుకే ఈ మోడ్రన్ కబడ్డీని రూపొందించినట్లు మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంభం రాంరెడ్డి తెలిపారు. మోడ్రన్ కబడ్డీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వివరించారు. ఈ మోడ్రన్ కబడ్డీని నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వంటి సంస్థల గుర్తింపు సాధించేలా కృషిచేస్తామని ఈ మోడ్రన్ కబడ్డీ సర్టిఫికెట్‌కు రిజర్వేషన్‌లో చోటు దక్కేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం రెండు జట్ల మధ్య మోడ్రన్ కబడ్డీ మ్యాచ్ నిర్వహించారు. కొత్త తరహాలో రూపొందించిన ఈ గేమ్ అతిథులను అందరినీ ఆకట్టుకుంది. క్రీడాకారుల్లోనూ ఉత్సాహాన్ని నింపింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రో కబడ్డీ లీగ్ మాదిరిగా విద్యార్థులు.. ఆటగాళ్లలో జోష్ నింపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ రాజారావు, జగన్‌మోహన్‌గౌడ్, మోడ్రన్ కబడ్డీ జాతీయ ప్రధాన కార్యదర్శి మారపల్లి కుమార్, కార్యదర్శి తొండెం రవికుమార్, డాక్టర్ మాధవీలత, డాక్టర్ దేశబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్



**తెలంగాణ వీణ , ఉప్పల్ :** హౌసింగ్ బోర్ ఆదివారం చారిటీ బుల్ ట్రస్ట్ లో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఉచితముగా కుట్టుమిషన్'లను ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ చేతుల మీదుగా ఇవ్వటం జరిగింది .ఎమ్మెల్యే బందరు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి ఇస్తున్న ఈ ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ,అలాగే తమనుంచి ఏలాంటి సహాయసహకరములు విద్య ,వైద్య ,ఏటువంటి సహాయం అయిన తప్పకుండ చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ మైనారిటీ ఇంచార్జ్ భద్రుద్దీన్ ,సంస్థ ఆర్గనైజేషన్ వారు అఫ్సర్ , రహీమాన్ , గౌస్ తదితరులు పాల్గొన్నారు .

# విట్టల్ సిద్ధాంతి ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ , ఉప్పల్ :** నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తండ్రి విట్టల్ సిద్ధాంతి ప్రథమ వర్ధంతి కార్యక్రమము వలిగొండ గ్రామం లోని వారి నివాసంలో జరగగా ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదరులు శ్రీనివాస్ మహాలక్ష్మి రవీంద్ర రమ్య నర్మద దశరథ సాయి జెన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.




# మోదీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

## - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్



**తెలంగాణవీణ, మల్కాజిగిరి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకవచ్చి మోదీ అనుయాయులకు, అంబానీ, ఆదానీలకు,మరింత ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు మోదీ కృషి చేయటాన్ని వ్యతిరేకస్తూ దేశావ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్ పేర్కొన్నారు,ఆదివారం వినాయకనగర్ లో జరిగిన మల్కాజిగిరి మండల సీపీఐ సమావేశంలో ఎన్. బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు బడా వ్యాపారస్తులకు మేలు చేసే చర్యలు చేపట్టి భారత దేశ వనరులను కొల్ల గోడుతున్నారని విమర్శించారు, ఈ దేశంలో అత్యధిక ప్రజలు వ్యవసాయం పై ఆధారపడిన చిన్నకారు, సన్నకారు మధ్యతరగతి రైతులు భూస్వాములు, భూములు నమ్ముకొని పంటలు పండిస్తే పండించిన పంటకు మద్దతూ ధర ప్రకటించక పోవడం కరువు, కాటకాలు, తెగుళ్ళవల్ల పంట నష్ట పోతే పంటకు నష్ట పరిహారం చెల్లించాల్సింది పోయి ప్రభుత్వం మొండి తనం తో రైతులను కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు, రైతు కాల్పులను నిరసిస్తూ, రైతు సమస్యల పరిస్కారం కోరుతూ ఫిబ్రవరి 26 న హైద్రాబాద్ ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగు నిరసన కార్యక్రమములో మేడ్చల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, సీపీఐ మల్కాజ్గిరి మండల కార్యదర్శి యాదయ్య గౌడ్,మండల సహాయ కార్యదర్శి కె.అశోక్ కుమార్, మహిళ నాయకురాలు రొయ్యల గిరిజ, నాయకులు రాములు,ఎస్.కె.అజీజ్, ఎస్.డి యూసుఫ్,జి.రాములు, ఎం.లింగం, జె.వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తా : బీ ఎల్ ఆర్



**తెలంగాణ వీణ , ఉప్పల్ :** ఉప్పల్ ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఓయూ క్యాంప్ నంబర్ 3లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా కరెంట్, నీటి సమస్య తీవ్రంగా ఉంది అని వారు తమ సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరగానే మళ్ళీ కాలనీలో పర్యటిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ బీవీ చారి,ప్రధాన కార్యదర్శి కంచర్ల సామిరెడ్డి ,మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ ,కైలాష్ పతి గౌడ్, యదగిరి, శంకర్, ఆశమ్,యూసఫ్,బాబా,అమర్ ,అబ్దుల్లా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గురు రవిదాస్ జయంతి వేడుకలు

## -నానాపురం శివరాజ్ మాదిగ ఆధ్వర్యంలో



**తెలంగాణ వీణ , ఉప్పల్ :** సామజిక సమస్యలపై నిరంతర పోరాటం చేసే సీనియర్ నాయకులు నానాపురం శివరాజ్ మాదిగ ఆధ్వర్యంలో హబ్సిగూడ సాయిబాబా గుడి ప్రాంగణంలో ఆధ్యాత్మక చక్రవర్తి సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాదిగ మాట్లాడుతూ సనాతన ధర్మానికి ఎంతో పవిత్రమైన దినం మాఘ పూర్ణిమ, సనాతన ధర్మం, దానిని బోధించే గురువుల గొప్పతనం, మొఘల్ రాజులకు తెలియజేసిన మహాపురుషుడు గురు రవిదాస్ జయంతి కూడా మాఘ పూర్ణిమనాడేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో గురు రవిదాస్ పరంపర 108 వ గురు శ్రీశ్రీశ్రీ సత్యపాల్ సింగ్ జి. మహారాజ్ అమృత వాని భక్త జనులకు వినిపించారు. దైవం దృష్టిలో, ధర్మమార్గంలో నడిచే ప్రజలు అందరూ ఒకటే, ఏరకమైన బేధాలు లేవు అని బోధించిన గురు రవిదాస్ మహారాజ్ గారు, సర్వజనులకు దైవమే, ఆయన దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ ఈ వేడుక నిర్వహించటం జరిగిందని శివరాజ్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పుష్పలీల, బహుజన సంస్కృతి పీఠాధిపతి నల్లా రాధాకృష్ణ, వివిధ పార్టీల నాయకులు మోహన్, జయరాజ్, బిక్షపతి, నర్సింగరావు, చింతల బాబు, అలెగ్జాండర్, లక్ష్మినారాయణ, రమేష్ ,సాయి కుమార్ ,రాఘవేంద్ర, నాన్ రాజ్ లతో పాటు, రవిదాస్ ధర్మ ప్రచారక్ ప్రమోద్ , గురు రవిదాస్ గారి భక్త జనులు పాల్గొన్నారు. పూజలు నిర్వహించి, గురువు ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# సమాజ చైతన్యానికి అక్షరమేపట్టు కొమ్మలు

## : సర్కిల్ ఇన్ స్పెక్టర్ సూర కృష్ణయ్య




**తెలంగాణవీణ, మల్కాజిగిరి :** విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచుతూ వారిలో నిగూఢంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు వక్తృత్వ ,పాటల పోటీలు ఎంతగానో దోహదపడతాయనీ అచ్చంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సూర కృష్ణయ్య అన్నారు. ఆదివారం అక్షర కౌముది సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ నాలుగవ వార్షికోత్సవ బహుమతుల ప్రదానోత్సవం సభ ఆనంద్ బాగ్. సమతా గోపాల్ యాదవ్ కళా నిలయం లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశ రక్షణకు త్రివిధ దళాలు ఏవిధంగా తోడ్పడుతాయో ,సమాజ చైతన్యానికి అక్షర కౌముది సంస్థ సాహిత్య ,సామాజిక , సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేయడం ఎంతో అభినందనీయం అని అన్నారు. సంస్థ అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు ఒక పక్క తన అర్చక వృత్తిని ఆచరిస్తూ, ప్రవృత్తి రీత్యా కవిగా రచయితగా , తనదైన శైలిలో సమజా సేవ చేయడం ,దానితోపాటు విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేయడం ఆనందదాయకం అన్నారు.విశిష్ట అతిథిగా కవి రచయిత ఉపా ధ్యాయులు పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ సమాజంలో చైతన్యమైన శక్తిగా ఎదిగేది ఒక అక్షరమేనని ఆ అక్షరం ద్వారానే ఎంతో అభివృద్ధి సాధించవచ్చు అని అన్నారు .అక్షరాన్ని నేర్చుకుంటున్న విద్యార్థులు వారిలో దాగి ఉన్న అక్షర భావ సృజనాత్మకతను వెలికి తీసేందుకు అక్షర కౌముది సంస్థ చేపట్టిన పోటీలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయని ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని అన్నారు.కణిక సాహితీ సంస్థ అధ్యక్షురాలు రమాదేవి కులకర్ణి మాట్లాడుతూ నేడు ఎన్నో సంస్థలు పుట్ట గొడుగులు మాదిరిగా పుట్టుకొస్తున్న అవి కొద్ది కాలంలోనే మనుగడ కోల్పోతూన్నాయి, కానీ ఎన్ని ఆంటంకాలు ఎదురైనా అక్షర కౌముది సంస్థ ద్విగ్విజయంగా సమాజ సేవలో సాహిత్య సాంస్కృతిక రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు.

ముఖ్యంగా బాల సాహిత్యాన్ని పెంపొందిస్తూ విద్యార్థుల ప్రతిభ కు పట్టం కడుతూ బాల కవులుగా తీర్చి దిద్దడం హర్షాదాయకం అన్నారు.ఇంతటి విజయానికి కారణం సంస్థ సమూహ కార్యవర్గ ఐక్యతే నిదర్శనం అని అన్నారు. ప్రముఖ కవి రచయిత విశ్లేషకులు గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఒక జ్యోతి ప్రకాశం ఎంత వెలుగునిస్తుందో , ఒక అక్షరం కూడా జ్ఞానికి పునాది అని అన్నారు.సూర్య చంద్ర కిరణాల వల్ల ప్రకృతి ఎలా పులకరిస్తోందో , ఈరోజు బాలల వికాసంతో వారి ప్రతిభ కౌశలాలు తో సభ అంతా ఆనంద డోలికల్లో మునిగి పోయిందని అన్నారు.అక్షర కౌముది సంస్థ అధ్యక్షులు తులసి వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ అక్షరమే మనిషిని చైతన్య పరుస్తుందని అన్నారు.నేడు యాంత్రిక జీవితంలో చదువులు ,సంస్కృతి సంప్రదాయాల పట్టు తప్పినాయీ అని ఆవేదన వ్యక్తంచేశారు.సమాజ చైతన్యానికి పునాది అక్షరం అని అన్నారు.అక్షర కౌముది సంస్థ పక్షణా మూడు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి వివిధ రకాల పురస్కారాలు అందచేశారు.సినారె సాహిత్య పురస్కారం తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా నాలేశ్వరం శంకరం కు, వైద్య సేవా రంగం పురస్కారం డా మాచర్ల భిక్షపతికి, యువ సాహిత్య పురస్కారం అభిరామ్ కు, బాల సాహిత్య పురస్కారం వురిమళ్ళ సునందకు, సామాజిక సేవారంగం పురస్కారం , లయన్ జైన్ రమేష్ కు, కే రాంమోహన్ రావ్, ఉత్తమ మాస పత్రిక పురస్కారం అక్షారాంజలి పాతిక సంపాదకులకు డా పి వి ఎం పవన్ కు, కీర్తి శేషులు తులసి శేషా చార్యులు, ఆండాలమ్మ స్మారక పురస్కారం తెలుగు వెలుగు సాహిత్య సంస్థ జాతీయ అధ్యక్షులు పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి కి న్యాయ సేవా పురస్కారం కరుణాకర్ కు, అందచేశారు.

ఈ కార్యక్రమం లో ఆధ్యాత్మిక వేత్త పి లలిత వాణి, ముత్యాల తిరుపతి రెడ్డి, యమాజల సుధారాణి ,అక్షర కౌముది సంస్థ ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి, సంస్థ ఉపాధ్యక్షులు మేనావత్ రాందాస్ , తాళ్లూరి వెంకట కృష్ణ, సంస్థ కోశాధికారి ముదిగొండ సంతోష్ కుమార్ శర్మ, సంస్థ సంయుక్త కార్యదర్శులు బి మాధవి, తులసి విజయ లక్ష్మీ, గుటూరు రామచంద్రుడు, కవులు దాసరి మోహన్ , కుడికాల వంశీధర్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.భావనాలయ నృత్య అకాడమీ వ్యవస్థాపకులు వట్టికోట యాదగిరా చార్య శిష్య బృందం, అల్వాల్ నటరాజ నృత్య బృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాలను సాహితీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# పవన్ కల్యాణ్ పోటీ చేసేదెక్కడ..?



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఉత్కంఠ కొనసాగుతుంది. పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన 24సీట్లలో పవన్ కల్యాణ్ పోటీచేస్తున్న స్థానాన్ని ప్రకటించకపోవడంపై హాట్‌టాఫిక్ మారింది. రెండు రోజుల క్రితం భీమవరంలో పర్యటించిన పవన్ కల్యాణ్ అక్కడి తెలుగుదేశం, బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. తాను భీమవరం నుంచి పోటీ చేస్తున్నాననే సంకేతాలు క్యాడర్‌లోకి పంపారు. పవన్ కల్యాణ్ భీమవరం నుంచి పోటీ చేస్తే అంతా సహకరిస్తామని అటు టీడీపీ నేతలు సైతం చెప్పుకొచ్చారు. అటు జనసేన నేతలు సైతం తమ నాయకుడు భీమవరం నుంచి పోటీ చేస్తున్నారంటూ క్లారిటీ ఇచ్చారు. ఇక ఏముంది పవన్ కల్యాణ్ ప్రకటించడమే తరువాయి అనుకున్నారంతా.. కానీ నిన్న జనసేన సీట్ల ప్రకటనలో పవన్.. తాను పోటీ చేసేది ఎక్కడి నుంచో చెప్పకపోవడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. పవన్ ఎక్కడో నుంచి పోటీ చేస్తారో తెలియక క్యాడర్ అయోమయంలో పడింది. టిడిపి అధినేత చంద్రబాబు కుప్పం నుంచి, నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తానని ప్రకటించినా.. పవన్ పోటీ చేస్తున్న స్థానాన్ని ప్రకటించకపోవడంతో అంతా ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. భీమవరం ప్రకటన విషయంలో మాత్రం పవన్ ఎందుకు మౌనంగా ఉన్నారనే దానిపై ఏపీ రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది.

**గతంలో భీమవరం, గాజువాకలో పోటీచేసిన పవన్**

గతంలో పవన్ కల్యాణ్ భీమవరం, గాజువాకలో పోటీ చేశారు. ఓటమి తర్వాత అటువైపు చూడలేదు. పవన్ ప్రస్తుతానికి భీమవరం నుంచే పోటీ చేస్తారని మొదట నుంచి చెబుతున్నప్పటికీ కూడా ఆయన మరో స్థానం నుంచి బరిలో దిగే ఆలోచన చేస్తున్నారని తెలుస్తుంది. అందులో భాగంగానే పిఠాపురం, కాకినాడ పేర్లు పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. ఈరెండు నియోజకవర్గాల్లో బలమైన కాపు సామాజిక వర్గంతో పాటు జనసేన పార్టీకి క్షేత్రస్థాయిలో క్యాడర్ ఉందనే లెక్కలతో అటువైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది.. టోటల్‌గా భీమవరం లేదా, కాకినాడ, పిఠాపురంలో ఏదో ఒక స్థానం నుంచి పవన్ పోటీ చేసే అవకాశమైతే లేకపోలేదు. ఇక ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాపై ప్రధానంగా స్పెషల్ ఫోకస్ చేశారు పవన్ కల్యాణ్..ముఖ్యంగా రాయలసీమలో అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలపై పవన్ గురిపెట్టారు. బలిజ సామాజిక వర్గం అధికంగా ఉండే కడప, అనంతపురం జిల్లాల పరిధిలో రాజంపేటతో పాటు మిగతా నియోజకవర్గాల్లో తమపార్టీ అభ్యర్థులను బరిలో నిలపాలని పవన్ భావిస్తున్నారు. అందుకే ప్రజెంట్ జనసేనకు కేటాయించిన 24 సీట్లలో ఇప్పటికే ఐదుగురిని ప్రకటించిన పవన్.. అభ్యర్థుల ఎంపికలో ఆచీతూచీ అడుగులు వేసి.. టోటల్‌గా రెండుమూడురోజుల్లో ఫైనల్ లిస్ట్ అనౌన్స్ చేస్తారనే టాక్ వినిపిస్తుంది.

## 2024 ఎన్నికలకు మేం సిద్ధం.. 15 లక్షల మందితో వైసీపీ భారీ బహిరంగ సభ..




**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : భీమిలిలో వైసీపీ సమరశంఖం పూరించింది. దెందులూరులో యుద్ధానికి సిద్ధమని ప్రకటించింది. రాప్తాడు సభతో వైసీపీ దమ్మేంటో చూపించింది. ఇక చరిత్రలో నిలిచిపోయేలా అద్దంకిలో సిద్ధం ముగింపు సభకు ప్లాన్ చేస్తోంది వైసీపీ. ఇంతకీ ఈ సభకు ఏయే పార్లమెంట్ సెగ్మెంట్ల నుంచి కార్యకర్తలు రాబోతున్నారు? ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయి? ఎన్ని లక్షల మంది హాజరుకానున్నారు.. అనేది ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలోనే అభ్యర్థుల మార్పులు చేర్పులపై కొంతవరకు కసరత్తు పూర్తి చేసిన సీఎం జగన్.. ఆ తర్వాత ఎన్నికల ప్రచారంలోకి దిగారు. సిద్ధం పేరుతో ఏపీలోని నాలుగు ప్రాంతాలను కవర్ చేసేలా భారీ బహిరంగ సభలకు వైసీపీ ప్లాన్ చేసింది వైసీపీ. అందులో భాగంగా భీమిలిలో నిర్వహించిన తొలి సిద్ధం సభ గ్రాండ్ సక్సెస్ అయింది. రెండో సిద్ధం సభతో దెందులూరు దద్దరిల్లింది. ఇక రాప్తాడుకు జనసంద్రమే తరలివచ్చింది. అంతకు మించి అనేలా.. రాయలసీమ చరిత్రలోనే ఏ సభకూ రానంత మంది జనం ఈ సభకు హాజరయినట్టు పార్టీ స్పష్టం చేసింది. వైసీపీ లెక్కల ప్రకారం ఈ సభకు 10లక్షల మంది హాజరయ్యారు.

**మేదరమెట్లలో 200 ఎకరాల్లో ముగింపు సభ**

ఇక నాలుగో సభ.. ముగింపు సభను అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్లలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాప్తాడు సభను 110 ఎకరాల్లో ఏర్పాటు చేస్తే.. ముగింపు సభ కోసం 200 ఎకరాలు సేకరించారు. వచ్చే నెల 3న జరిగే ఈ సభకు నెల్లూరు, తిరుపతి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 54 నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున జనాల్ని తరలించేందుకు పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లపై సన్నాహక సమావేశాన్ని ఎంపీ విజయసాయిరెడ్డి నిర్వహించారు. 15 లక్షల మంది ఈ సభకు వస్తారని ఆయన అంచనా వేశారు.మొత్తంగా ఇది చివరి సిద్ధం సభ కావడంతో మిగతా మూడు సభలను తలదన్నేలా విజయవంతం చేయడానికి పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇక ఈ సిద్ధం సభలు పూర్తైన తర్వాత.. పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించి.. తదుపరి ఎన్నికల ప్రచారం, సభలకు సంబంధించిన విధివిధానాలు ఖరారు చేయనున్నారు సీఎం జగన్.

## విశాఖపట్నం ఆర్కే బీచ్ లో ఫ్లోటింగ్ బ్రిడ్జి ప్రారంభం

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ లో ఫ్లోటింగ్ బ్రిడ్జి పర్యాటకులకు అందుబాటులోకి వచ్చింది. రూ.కోటీ అరవై లక్షలతో జగన్ ప్రభుత్వం ఈ బ్రిడ్జిని ఏర్పాటు చేసింది. రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. విశాఖ చాలా ప్రశాంతమైన నగరమని అన్నారు. బీచ్‌లో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ వంతెన వల్ల పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు. సీఎం జగన్ రాష్ట్రంలో వివిధ బీచ్‌ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో విశాఖలో పరిపాలన రాజధాని ముఖ్యమంత్రి ప్రారంభించే కార్యక్రమం ఉంటుందని చెప్పారు.



అందమైన బీచ్‌లతో విశాఖపట్నం తెలుగు రాష్ట్రాల పర్యాటకులను ఆకర్షిస్తోంది. రామకృష్ణ బీచ్, కైలాసగిరి, తోట్లకొండ, డచ్ సమాధులు, ఋషికొండ బీచ్, భీమిలి బీచ్.. వీటికి తోడు తాజాగా ఫ్లోటింగ్ బ్రిడ్జి మరో ఆకర్షణగా మారనుంది. సముద్రంలో ఎగిసిపడే కెరటాలను దగ్గరగా చూడడంతో పాటు వాటిపై తేలియాడవచ్చు. పర్యాటకులకు ఇదొక మరపురాని అనుభూతిగా మిగులనుంది. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ ఈ బ్రిడ్జిని ఏర్పాటు చేసింది.

## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు వైఎస్ షర్మిల ఫిర్యాదు



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : వైసీపీ కార్యకర్తలు తప్పుడు ప్రచారం చేసి తన పరువుకు భంగం కలిగిస్తున్నారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫిర్యాదు చేశారు. దీంతో షర్మిల హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనపై పోస్టులు, యూట్యూబ్ వీడియోలతో సహా అభ్యంతరకరమైన కంటెంట్ తో కావాలనే తనను టార్గెట్ చేశారని షర్మిల ఆరోపించారు. ఈ నెగెటివ్ సోషల్ మీడియా పోస్టులు తన ఇమేజ్ ను డ్యామేజ్ చేయడమేనని, ఈ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే మరింత పరువునష్టం దావా వేస్తానని ఆమె పేర్కొన్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని షర్మిల పోలీసులను కోరారు.కాగా పొత్తులపై షర్మిల రియాక్ట్ అయ్యింది. రాష్ట్ర ప్రజలకు న్యాయం కోసం తమ పార్టీ చేస్తున్న పోరాటం కోసం వామపక్షాలతో పొత్తు పెట్టుకుంటున్నట్లు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకునేందుకు రెండు ప్రాంతీయ పార్టీలు ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయని, టిడిపి, వైయస్సార్ కాంగ్రెసు పార్టీలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని షర్మిల అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని, ఇలాంటి దుష్ట శక్తులను ఓడించేందుకు కమ్యూనిస్టు పార్టీలతో కాంగ్రెస్ చేతులు కలిపిందన్నారు. ఇక సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో 1% ఓటు షేర్ కూడా లేని బిజెపి పరోక్షంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను పాలిస్తోందని, దీనికి టిడిపి, వైసిపిల అసమర్థతే కారణమన్నారు. జగన్–బాబు–పవన్ త్రయం బీజేపీ చేతిలో ఆడుకుంటోందని, ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలను కేంద్రంతో రాజీ చేసిందని ఆరోపించారు. ప్రజల ఆర్థిక సమస్యల గురించి ఆలోచించకుండా విచక్షణారహితంగా అప్పులు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను దివాళా తీసే స్థితికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నెట్టారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం పోరాడుతున్న కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు.

## జాలిపూడి లో రైతులు నిరసన





**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : రైతులకు ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జాలిపూడిలో రైతులు నిరసన వ్యక్తం చేశారు.ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించి ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు.ముందుగా సొసైటీ సమీపంలోని రామాలయం వద్ద రైతులు, కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 20 తర్వాత ధాన్యం అమ్మిన రైతులు, కౌలు రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ కాలేదన్నారు. రైతులు ధాన్యం తోలి 35 రోజులు కావస్తున్నా ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించకపోవడం వలన అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ట్రక్ షీట్లలో మాత్రం 21 రోజుల లోపుగా ధాన్యం డబ్బులు చెల్లిస్తామని రాశారని చెప్పారు. రైతులు ధాన్యం అమ్మిన రెండు, మూడు రోజుల్లోనే ధాన్యం సొమ్ములు చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నదని ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉన్నదని, నెల రోజులు దాటిపోతున్నా ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించడం లేదని చెప్పారు.

## తొలి విడత ప్రకటించిన అభ్యర్థులతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : తొలి విడత ప్రకటించిన అభ్యర్థులతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఎన్నికల ప్రణాళికపై దిశా నిర్దేశం చేశారు చంద్రబాబు. ఎన్నికల వరకు రోజూవారీ చేపట్టాల్సిన ప్రణాళికపై చర్చ, ఎన్నికల వరకు ప్రతి వారం రోజులకు ఓ సర్వే చేపడతామని చంద్రబాబు వెల్లడించారు. సర్వేల్లో ఏమైనా తేడా వస్తే.. అభ్యర్థులను మార్చేందుకూ వెనుకాడబోమని స్పష్టం చేశారు. టిక్కెట్లు వచ్చేశాయని నిర్లక్ష్యం తగదన్న చంద్రబాబు తెలిపారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకమన్న చంద్రబాబు.. ప్రభుత్వ విధానాలతో పాటు.. స్థానిక ఎమ్మెల్యేల పని తీరును ఎండగట్టేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. జనసేన క్యాడర్‌తోనూ సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు వెళ్లాలన్నారు చంద్రబాబు. పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు, ఆమోదం ఉండాలి అని కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు చంద్రబాబు.సిద్ధం అని సభలు పెడుతున్న జగన్ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయాడని, ఎంత సీనియర్ నేతైనా.. నియోజకవర్గంలో ఎన్ని సానుకూల అంశాలున్నా చివరి నిముషం వరకు ప్రజల్లో ఉండి కష్టపడాలని చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలను మీరు కలుపుకుని పోవాలని సూచించారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లి మీరే కలవాలన్నారు. నేనే అభ్యర్థి కదా అని ఈగోతో వ్యవహరిస్తే కుదరదని స్పష్టీకరించారు. తటస్థులు కలవాలని.. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్ని వర్గాల మద్దతు కోరండని, దొంగ ఓట్లను అరికట్టేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. ప్రతి అభ్యర్థి ఒక న్యాయవాదిని పెట్టుకోవాలని, ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు కుతంత్రాలు చేస్తాడన్న చంద్రబాబు వ్యాఖ్యానించారు.



## జనసేనకు మళ్లీ జీరోనే : కేశినేని నాని



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనపై స్పందించారు ఎంపీ కేశినేని నాని. పవన్ కల్యాణ్ చంద్రబాబుకు బానిసత్వం చేస్తున్నారని కామెంట్ చేశారు నాని. గతంలోనూ చంద్రబాబు ఏది చెప్తే దానికి పవన్‌కల్యాణ్ తల ఊపారన్నారు. చంద్రబాబునాయుడు, లోకేశ్‌లకు అధికారం కట్టబెట్టేందుకు పవన్‌కల్యాణ్ కష్టపడుతున్నాడన్నారని.. సొంత పార్టీ మీద ఆయనకు ఏ మాత్రం శ్రద్ధ లేదన్నారు.

**చంద్రబాబు ప్లాన్ ఇదే..!**

జనసేనకు కేటాయించిన 24 సీట్లలోనూ చంద్రబాబు నాయుడు సూచించిన వారికే టికెట్లు ఇస్తారన్నారు నాని. కొంతమందిని జనసేనలోకి చంద్రబాబే పంపించి టికెట్లు ఇప్పించుకుంటారని ఆరోపించారు. జనసేన అభ్యర్థులపై పోటీకి కొంత మంది రెబల్స్‌ను కూడా చంద్రబాబు పోటీ పెడతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. చివరకు జనసేనకు మళ్లీ సున్నానే మిగులుతుందన్నారు.2019 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారని.. ఈసారి కూడా అదే సీన్ రిపీట్ అవుద్దన్నారు నాని. ఎవరితో కలిసి పోటీ చేసినా టీడీపీ అధికారంలోకి రావడం కష్టమన్నారు. ప్రజలంతా జగన్ వెనకాలే ఉన్నారన్నారు నాని.

## టీడీపీ-జనసేన సీట్ల పంపకంపై పురందేశ్వరి స్పందన

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో** : టీడీపీ, జనసేన పార్టీలు నిన్న 118 స్థానాలతో అసెంబ్లీ సీట్ల పంపకంపై ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా టీడీపీకి 94, జనసేనకు 24 సీట్లు కేటాయించారు. బీజేపీ కూడా తమతో పొత్తులో కలిశాక మిగతా సీట్లపై ప్రకటన చేస్తామని చంద్రబాబు, పవన్ కల్యాణ్ చెప్పారు. దీనిపై ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి స్పందించారు. ఏపీలో పొత్తులకు సంబంధించి బీజేపీ హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. "మా ప్రణాళిక మాకుంది... అయినా టీడీపీ, జనసేన అన్ని సీట్లను ఇంకా ప్రకటించలేదు కదా. కొన్ని సీట్లనే ప్రకటించారు. బీజేపీ జాతీయ నాయకత్వం పొత్తు ఖరారు చేస్తే, అప్పుడు సీట్ల గురించి ఆలోచిస్తాం... ఎక్కడ పోటీ చేయాలన్నదాని గురించి ఆలోచిస్తాం. అప్పటివరకు 175 అసెంబ్లీ స్థానాల్లో, 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో బూత్ లెవల్ నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తాం" అని పురందేశ్వరి స్పష్టం చేశారు.



# తిరుమలలో కొనసాగుతోన్న రద్దీ..



**తెలంగాణ వీణ , జనరల్** : కలియుగ వైకుంఠం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వీకెండ్ కావడంతో శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తిరుమలకు తరలివచ్చారు. దీంతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు యాత్రికులతో నిండిపోయాయి. ఎంబీసీ వరకూ క్యూలైన్‌లు విస్తరించాయి. టోకెన్ల లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. శనివారం స్వామివారిని 72, 175 మంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే, 29,543 వేల మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి హుండీ కానుకల ద్వారా రూ.3.74 కోట్ల మేర ఆదాయం సమకూరింది.కాగా, తిరుమలలో శనివారం రాత్రి పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్పస్వామి గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. ప్రతినెలా పౌర్ణమి రోజున తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహించే సంప్రదాయం కొనసాగుతోంది. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.మరోవైపు, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వాయువ్య దిశలో వెలిసిన శ్రీకుమారధార తీర్థ ముక్కోటి శనివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఏటా మాఘపూర్ణిమనాడు ఈ తీర్థ ముక్కోటిని నిర్వహిస్తారు. ప్రకృతి సౌందర్యాల నడుమ కుమారధార తీర్థంలో స్నానమాచరించడాన్ని భక్తులు ప్రత్యేక అనుభూతి పొందుతారు. శేషాచల కొండల్లోని క్లిష్టమైన దారుల్లో ఎంతో భక్తితో పెద్దసంఖ్యలో భక్తులు తీర్థానికి చేరుకున్నారు.

# మార్చి 1 నుంచి 11 వరకు శ్రీశైలంలో ఆర్జిత సేవలు రద్దు

**తెలంగాణ వీణ , జనరల్** : మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అవే రోజుల్లో అన్ని ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనాలను రద్దు చేస్తున్నట్టు ఆలయ అధికారులు ప్రకటించారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు వేలాదిగ తరలి వస్తారని, కాబట్టి స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుందని ఈవో పెద్దిరాజు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని భక్తులు గమనించి సహకరించాలని కోరారు.శివస్వాములకు మాత్రం 1వ తేదీ నుంచి 5న సాయంత్రం వరకు నిర్దిష్ట వేళ్లలో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 5న రాత్రి 7.30 గంటల నుంచి 11 గంటల వరకు భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఉచిత దర్శనంతోపాటు శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి ఆన్‌లైన్, కరెంట్ బుకింగ్‌కు ఏర్పాట్లు చేసినట్టు ఈవో పేర్కొన్నారు.



# మంచంపై కూర్చుని భోజనం చేస్తున్నారా?



**తెలంగాణ వీణ , జనరల్** : చాలా మందికి నిద్రపోయే మంచం మీద కూర్చుని భోజనం చేయడం అలవాటు ఉంటుంది. అన్నం నుంచి బిర్యానీ వరకు ఏదైనా బెడ్‌పైనే తినేతిస్తుంటారు. కానీ ఇలా మంచం మీద తినడం మహా చెడ్డ అలవాటు అంటున్నారు నిపుణులు. చాలా ఇళ్లలో స్థలం లేకపోవడంతో వల్ల మంచంపై కూర్చొని భోజనం చేస్తుంటారు. ఇళ్లు ఇరుకుగా ఉండటం వల్ల మంచం వేసిన తర్వాత నేలపై కూర్చోవడానికి స్థలం ఉండదు. అలాంటప్పుడు వారు చిరుతిండి నుంచి అన్నం వరకు మంచంపై కూర్చునే తింటారు. ఈ విధమైన అలవాటు మన దేశంలో పలు చోట్ల కనిపిస్తుంది. ఇది చాలా అనారోగ్యకరమైన అలావటట. ఇది శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని అంటున్నారు నిపుణులు. అంతేకాకుండా అనేక సంక్లిష్ట వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుందని చెబుతున్నారు.

**మంచం మీద భోజనం చేయడం ఎందుకు హానికరం..?**

మంచం మీద భోజనం చేయటం వల్ల అజీర్ణం ఎక్కువగా తలెత్తుతుంది. ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం రోజంతా బద్ధకంగా అనిపిస్తుంది. ఇది మరింత జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ఈ అలవాటు వల్ల యాసిడ్ రిఫ్లక్స్, అజీర్ణం వంటి సమస్యలు కనిపిస్తాయి. అందుకే ఎప్పుడూ కుర్చీలో నిటారుగా కూర్చుని తినాలి. లేదంటే నేలపై నిటారుగా కూర్చొని తింటే ఈ సమస్య తలెత్తదు. ఇది పేగులకు మేలు చేస్తుంది. మంచం మీద భోజనం చేస్తున్నప్పుడు చాలా మంది టీవీ లేదా ఫోన్ వైపు చూస్తూ తింటారు. దీనితో ఏం తింటున్నారు? ఎంత తింటున్నారు? అనే దానిపై నియంత్రణ ఉండదు. ఫలితంగా కొందరు ఎక్కువ ఆహారం తీసుకుంటే మరికొందరు తక్కువ తింటారు. చాలా కాలంగా అలాంటి అలవాటు మీకు కూడా ఉంటే, అది శరీరంపై ప్రభావం చూపుతుంది. ఊబకాయం ప్రమాదం పెంచుతుంది. మంచం మీద కూర్చుని తినడం వల్ల ఆహారం మంచంపై పడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీనిని సరిగ్గా శుభ్రం చేయకుండా పడుకుంటే అసౌకర్యంగా అనిపిస్తుంది. మురిగా ఉన్న లేదా అపరిశుభ్రంగా ఉన్న మంచంపై పడుకోవడం వల్ల స్కిన్ ఇన్ఫెక్షన్ సమస్యలు వస్తాయి. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మంచి నిద్ర వస్తుంది. కాబట్టి బెడ్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. అనారోగ్యకరమైన వాతావరణంలో అలెర్జీ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం ఆహారాన్ని కలుషితం చేస్తుంది. ఇంట్లో పరిశుభ్రతను కాపాడుకోవడం, సరైన ఆహారపు అలవాట్లు కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇది మనసుకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయి. జీవన విధానం సరిగా లేకుంటే వ్యాధులు చుట్టుముడతాయి. కాబట్టి భోజనం చేసేందుకు.. ఎప్పుడూ కుర్చీ టేబుల్ మీద కూర్చొని తినడం మంచిది. ఇందులో భోజనం చేసేటప్పుడు భంగిమ సరిగ్గా ఉండడంతో పాటు ఆహారం జీర్ణం కావడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇల్లు శుభ్రంగా ఉంటేనే నిద్ర సరిగ్గా పడుతుంది.

# అయోధ్య రామమందిరానికి మొదటి నెలలో వచ్చిన విరాళాలు



**తెలంగాణ వీణ , జనరల్** : అయోధ్యలోని రామమందిరంలో రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠాపనకు ఒక నెల పూర్తయ్యింది. జనవరి 22న వైభవోపేతంగా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగగా ఫిబ్రవరి 21తో నెల పూర్తయ్యింది. భక్తులు పెద్ద సంఖ్యలో బాలరాముడిని దర్శించుకుంటున్నారు. కానుకలు, విరాళాలను కూడా పెద్ద మొత్తం సమర్పించుకుంటున్నారు. మొదటి నెల రోజుల ఆదాయాన్ని అయోధ్య రామాలయం ట్రస్ట్ ప్రకటించింది. తొలి నెలలో రూ.25 కోట్ల విలువైన విరాళాలు అందాయని తెలిపింది. 25 కిలోల బంగారం, వెండి ఆభరణాలతో పాటు చెక్కులు, డీడీలు, నగదు రూపంలో విరాళాలు వచ్చాయని రామాలయ ట్రస్ట్ అధికారి ప్రకాశ్ గుప్తా వెల్లడించారు.

అయితే ట్రస్ట్ బ్యాంకు ఖాతాలలోకి నేరుగా ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం తమకు తెలియదని వివరించారు. ఆలయంలో వినియోగించని వెండి, బంగారంతో చేసిన పాత్రలు, సామగ్రిని రామ్‌లల్లాకు విరాళంగా ఇస్తున్నారని, భక్తుల భక్తిని దృష్టిలో ఉంచుకుని స్వీకరిస్తున్నామని వెల్లడించారు. కాగా వెల్లువలా వచ్చి పడుతున్న భక్తుల కానుకలు, విరాళాలను సునాయాసంగా లెక్కించడానికి వీలుగా ఆలయంలో ఎస్‌బీఐ నాలుగు ఆటోమేటిక్ హైటెక్నాలజీ కౌంటింగ్ మెషిన్లు ఏర్పాటు చేసిందని రామాలయ ట్రస్ట్ అధికారి ప్రకాష్ గుప్తా వెల్లడించారు.

విరాళాలకు సంబంధించిన రసీదులను జారీ చేయడానికి 12 కంప్యూటరైజ్డ్ కౌంటర్లు సిద్ధం చేశామని, ట్రస్ట్ ద్వారా ఆలయ ప్రాంగణంలో అదనపు విరాళాల పెట్టెలను కూడా ఏర్పాటు చేశామని ప్రకాశ్ గుప్తా వివరించారు. విరాళాల లెక్కింపు కోసం త్వరలోనే అన్ని సౌకర్యాలతో కూడిన పెద్ద గదిని కూడా నిర్మించనున్నట్టు ఆయన చెప్పారు. శ్రీరామనవమి వేడుకల సమయంలో విరాళాలు పెరుగుతాయని రామమందిర్ ట్రస్ట్ అంచనా వేస్తోంది. ఈ సమయంలో అయోధ్య రామాలయాన్ని దాదాపు 50 లక్షల మంది సందర్శించే అవకాశం ఉందని లెక్కిస్తోంది. కాగా జనవరి 23 నుంచి సాధారణ భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా నెల రోజుల వ్యవధిలో 60 లక్షల మందికి పైగా భక్తులు ఆలయాన్ని సందర్శించారని ప్రకాశ్ గుప్తా పేర్కొన్నారు.

**బంగారం, వెండి వస్తువులు ప్రభుత్వానికి అప్పగింత..**

రామ్ లల్లాకు బహుమతులుగా అందిన బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను కరిగించి నిర్వహణ కోసం భారత ప్రభుత్వానికి అప్పగించనున్నారు. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు రామాలయ ట్రస్ట్ ట్రస్టీ అనిల్ మిశ్రా తెలిపారు. విరాళాలకు సంబంధించి ఎస్‌బీఐతో ట్రస్టు అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని వివరించారు. ఈ ఒప్పందం ప్రకారం విరాళాలు, చెక్కులు, డీడీలు, నగదు విరాళాలకు ఎస్‌బీఐ జవాబుదారీగా వ్యవహరిస్తుంది. విరాళాల సేకరణ, వాటిని బ్యాంక్‌లో డిపాజిట్ చేయడం వంటి కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ మేరకు ఎస్‌బీఐ ఇప్పటికే కార్యకలాపాలను మొదలుపెట్టిందని అనిల్ మిశ్రా వెల్లడించారు. నగదు విరాళాల లెక్కింపు రోజుకు రెండు సార్లు రెండు షిఫ్టులలో జరుగుతుందని, ఇందుకు అనుగుణంగా ఎస్‌బీఐ సిబ్బందిని పెంచిందని మిశ్రా వివరించారు.

# ‘ఆహా’ ఓటీటీలోకి నిహారిక ఎంట్రీ

**తెలంగాణ వీణ , సినిమా** : విడాకులు తీసుకున్న తర్వాత కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న నిహారిక కొణిదెల ఇప్పుడు మళ్లీ సినిమాలపై కాన్సన్ట్రేషన్ చేస్తుంది. ఇటీవలే ‘మద్రాస్‌కారన్’ అనే సినిమా పూజా కార్యక్రమంలో కూడా నిహారిక పాల్గొంది. ఈ చిత్రంలో మలయాళ హీరో ‘ఆర్డీఎక్స్’ ఫేమ్ షేన్ నిగమ్ యాక్ట్ చేస్తున్నాడు. ఇక తాజాగా నిహారిక ఓటీటీలోకి కూడా ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించింది. ఆహాలో లాంఛ్ కాబోతున్న ఓ చాట్ షోతో నిహారిక గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనుంది.




**చెఫ్ మంత్ర**

చెఫ్ మంత్ర సీజన్ 3ని గ్రాండ్‌గా లాంఛ్ చేస్తుంది ఆహా. ఈ సీజన్ మొదటి ఎపిసోడ్ మార్చి 3న ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. మూడో సీజన్‌లో ప్రేక్షకులకు వినోదంతో పాటు సెలెబ్రిటీల ఫన్నీ చిట్ చాట్‌లు అందించాలని కొత్తగా డిజైన్ చేసింది. ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటలకు ప్రత్యేకంగా ఆహాలో ఈ షో ఎపిసోడ్స్ స్ట్రీమింగ్ కానున్నాయి. ఇప్పటికే చెఫ్ మంత్ర రెండు సీజన్లు సక్సెస్ ఫుల్ అయ్యాయి. మొదటి సీజన్‌ను యాంకర్ శ్రీముఖి హోస్ట్ చేస్తే రెండో సీజన్‌ను మంచు లక్ష్మీ హోస్ట్ చేసింది. ఇప్పుడు మూడీ సీజన్‌కి మెగా డాటర్ నిహారికను రప్పిస్తుంది ఆహా టీమ్.

ఈ మూడో సీజన్‌ను నిహారిక కొణిదెల హోస్ట్ చేస్తుండటంతో మెగా ఫ్యాన్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. కొత్త సీజన్‌లో మరింత వినోదం, ఆటలు, ఆకర్షణీయమైన టాస్క్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఈ షోలో కూడా నిహారిక తన మార్క్‌ను క్రియేట్ చేస్తుందేమో చూడాలి.

# సూర్య 43 షూటింగ్ అప్‌డేట్..



**తెలంగాణ వీణ , సినిమా** : తమిళ డైరెక్టర్ సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య మరో మూవీ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. సూర్య 43 వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో సుధా కొంగరతో సూర్య చేసిన ‘సూరారై పొట్రు’ ఎంత ఘన విజయం సాధించిందో తెలిసిందే. తెలుగులో కూడా ‘ఆకాశం నీ హద్దురా’ అంటూ ఈ సినిమా డబ్బింగ్ వెర్షన్ రిలీజై పెద్ద హిట్ అయింది. ఈ చిత్రానికి ఐదు నేషనల్ అవార్డ్స్ కూడా వచ్చాయి. ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకుడు జీ ఆర్ గోపినాథ్ జీవితం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కి మంచి ప్రశంసలు అందుకుంది. దీంతో సుధా కొంగరతో సూర్య మరో సినిమా చేస్తున్నాడనగానే అంచనాలు భారీగా పెరిగిపోయాయి. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్ తెలిసింది.

**బరువు తగ్గిన సూర్య**

మార్చి 2వ వారంలో సూర్య 43 షూటింగ్ మొదలు కానుందట. ఇప్పటికే హరియాణాలో పల లొకేషన్లను షూటింగ్ కోసం సెలక్ట్ చేశారని టాక్. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్వింగ్‌లో నడుస్తున్నాయి. ఫస్ట్ షెడ్యూల్ మాత్రం మధురైలోని ‘ద అమెరికన్ కాలేజ్’లో జరగబోతుంది. ఆ తరువాతి షెడ్యూల్‌ను త్రిచి, చిదంబరంలో ప్లాన్ చేసింది మూవీ టీమ్. ఇక ఇప్పటికే డైరెక్టర్ సుధా టీమ్ హరియాణాలోని రేవరికి వెళ్లి పలు లొకేషన్లను షూటింగ్ కోసం సెలక్ట్ చేసి వచ్చారట. ఇక హైలెట్ అయిన విషయమేంటంటే ఈ చిత్రంలో సూర్య ఓ కాలేజ్ స్టూడెంట్ పాత్రలో కనిపించబోతున్నాడు. దీని కోసం బరువు కూడా తగ్గుతున్నాడట. అలానే ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కీ రోల్ పోషిస్తున్నాడు. అలానే నజ్రియా కూడా యాక్ట్ చేస్తుంది. ఇక విజయ్ వర్మ కూడా ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ సినిమాకి జీవి ప్రకాశ్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇది ఆయనకి 100వ సినిమా కావడం విశేషం.

**కర్ణ సినిమా**

కంగువా షూటింగ్ కంప్లీట్ అయిపోవడంతో ప్రస్తుతం డబ్బింగ్ పనుల్లో సూర్య బిజీగా ఉన్నాడు. ఇది పూర్తయిన వెంటనే సూర్య 43లో జాయిన్ అవుతాడు. ఈ మూవీ షూటింగ్ పూర్తిగా కంప్లీట్ అయిన తర్వాత బాలీవుడ్ ప్రాజెక్ట్ ‘కర్ణ’తో షూటింగ్ కిక్ స్టార్ట్ అవుతుందన్నమాట. ఇలా వరుస ప్రాజెక్టులతో సూర్య దుమ్మురేపుతున్నాడు. వీటిలో కంగువా సినిమా త్వరలోనే రిలీజ్‌కి రెడీగా ఉంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీ రోల్‌లో కనిపిస్తున్నాడు.

# ‘హాయ్ నాన్న’ హిందీ వెర్షన్‌కి పిచ్చ డిమాండ్..

**తెలంగాణ వీణ , సినిమా** :నాని ప్రస్తుతం మంచి జోరు మీద ఉన్నాడు. నిన్న పుట్టినరోజు కావడంతో నానికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఇక సరిపోదా శనివారం మూవీ నుంచి గ్లింప్స్ రిలీజ్ చేయడంతో ఫ్యాన్స్ హుషారు మాములుగా లేదు. దీంతో పాటు ఓజీ ఫేమ్ సుజీత్‌తో ఓ సినిమా, అలానే బలగం ఫేమ్ వేణుతో మరో చిత్రాన్ని నాని ప్రకటించడంతో అభిమానులు థ్రిల్ అయిపోయారు. ఇక ఫ్యాన్స్ ఆనందాన్ని రెట్టింపు చేసే మరో వార్త కూడా సోషల్ మీడియాలో తిరుగుతోంది.




**50 రోజులుగా**

ఇటీవల నాని చేసిన ఎమోషనల్ డ్రామా ‘హాయ్ నాన్నా’ ఇప్పటికీ నెట్‌ఫ్లిక్స్ ఇండియా చార్టులో ట్రెండింగ్‌లో ఉంది. ఈ చిత్రం 7 వారాల క్రితం అన్ని ప్రధాన భారతీయ భాషలలో స్ట్రీమింగ్ అయింది. అయితే సర్‌ప్రైజింగ్‌గా ఈ మూవీ హిందీ వెర్షన్ ‘హాయ్ పాపా’ నెట్‌ఫ్లిక్స్‌లో 9వ స్థానంలో కొనసాగుతోంది. హాయ్ పాప స్ట్రీమింగ్ అయిన తర్వాత ఎన్నో హిట్ సినిమాలు నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చినప్పటికీ ఈ మూవీ మాత్రం అదే స్థానంలో 50 రోజులుగా కొనసాగుతోంది. దీన్ని బట్టే నార్త్ ఇండియన్స్‌కి ఈ సినిమాపై ఎంత క్రేజ్ ఉందో అర్థమవుతుంది.నాని, మృణాల్ ఠాకూర్‌ల నటనతో పాటు బేబీ కియారా క్యూట్ యాక్టింగ్‌కి ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఇక ‘హృదయం’ ఫేమ్ హేషమ్ అబ్దుల్ వహాబ్ ఇచ్చిన అద్భుతమైన సంగీతం ఈ చిత్రానికి మరో హైలెట్‌గా నిలిచింది. శౌర్యువ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది.

# వీ ఎన్ ఆదిత్య కు అరుదైన గౌరవం




**తెలంగాణ వీణ , సినిమా** :టాలీవుడ్ దర్శకులు అద్భుతమైన సినిమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో మన డైరెక్టర్స్, నటీనటులకు విశేష గుర్తింపు వచ్చింది. ఇప్పటికే అంతర్జాతీయ వేదికలపై రాజమౌళి, ఎన్టీఆర్, రామ్ చరణ్, కీరవాణి లాంటి వాళ్లు ఆట్టుకున్నారు. తాజాగా మరో టాలీవుడ్ డైరెక్టర్ కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రముఖ దర్శకులు వీఎన్ ఆదిత్య అమెరికా జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.దాదాపు పాతికేళ్లుగా సినీ పరిశ్రమలో తన ప్రస్థానాన్ని సాగిస్తున్న వీఎన్ ఆదిత్యకు అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ నుంచి గౌరవ డాక్టరేట్ దక్కింది. బెంగళూర్ లో జరిగిన అంతర్జాతీయ పీస్ కాన్ఫరెన్స్ లో అమెరికా జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ వివిధ రంగాలలోని ప్రముఖులకి గౌరవ డాక్టరేట్ లను ప్రదానం చేసింది. అందులో సినిమా రంగం నుండి దర్శకుడు వీఎన్ ఆదిత్య డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వీఎన్ ఆదిత్య ఆనందం వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడారు.అమెరికన్ డాక్టరేట్ గౌరవాన్ని తల్లిదండ్రులకు డెడికేట్ చేస్తున్నానని అన్నారు. ఇండస్ట్రీలో కాకుండా మరో ఉన్నతమైన హోదాలో ఉండేలా తన తల్లి కోరుకుందని, అయితే చివరకు ఇష్టపడిన సినిమా రంగంలో డాక్టరేట్ పొందడం తనకు ఎంతోగానో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. తనకే కాకుండా తన తల్లికి కూడా మిక్కిలి సంతోషం ఇచ్చిందన్నారాయన. తన సేవలను గుర్తించినందుకు అమెరికా జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ కు ఆదిత్య థ్యాంక్స్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నీతి ఆయోగ్ ఐఈఎస్ సలహాదారు శివప్ప, సెక్రటరీ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ ఏలూరి, జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ డైరెక్టర్ Mr నీలమణి, నేషనల్ SC & ST కమిషన్ సభ్యుడు దినేష్ గురూజీ, టాలీవుడ్ ప్రముఖులు పాల్గొన్నారు. “మనసంతా నువ్వే” “నేనున్నాను” వంటి ప్లెజంట్ లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీస్ రూపొందించి టాలీవుడ్ లో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకున్నారు ఈ డైరెక్టర్.

# డిప్రెషన్ లో ఉన్నానంటూ కన్నీళ్లు పెట్టుకున్న షణ్ముఖ్..

**తెలంగాణ వీణ , సినిమా** :ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ ఫేమ్ షణ్ముఖ్ ఇటీవలే గంజాయి కేసులో పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే. తన అన్న సంపత్ ఓ అమ్మాయిని మోసం చేసిన కేసులో పోలీసులు అతని ఇంటికి వెళ్లగా అక్కడ షణ్ముఖ్ గంజాయి సేవిస్తూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. దాంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. షణ్ముఖ్ పై కూడా ఆ యువతి సంచలన ఆరోపణలు చేసింది. కాగా తాజాగా షణ్ముఖ్ తాను డిప్రెషన్ లో ఉన్నానంటూ చేపిన వీడియో బయటకు వచ్చింది.డిప్రెషన్‌లో ఉన్నానంటున్న గగ్గోలుపెట్టాడు షణ్ముఖ్. తాను డిప్రెషన్‌లో ఉన్నానని, ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నాని చెప్పుకొచ్చాడు. మూడ్రోజుల క్రితం పోలీసుల సోదాల సమయంలో షణ్ముఖ్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. గంజాయి సేవిస్తున్న సమయంలో ఒక్కసారిగా పోలీసులు దాడి చేయడంతో కన్నీళ్లు పెట్టేసుకున్నాడు షణ్ముఖ్. తాను డిప్రెషన్ లో ఉన్నానంటూ చెప్పుకొచ్చాడు.ప్రేమ పేరుతో ఓ యువతిని మోసం చేసిన కేసులో.. షణ్ముఖ్ సోదరుడు సంపత్ కోసం అతని ఫ్లాట్ కి పోలీసులు వెళ్లినప్పుడు గంజాయితో అడ్డంగా దొరికాడు షణ్ముఖ్. ఆ సమయంలో వీడియో తీస్తున్న యువతిని అడ్డుకున్న షణ్ముఖ్ తాను డిప్రెషన్‌లో ఉన్నట్లు చెప్పాడు. తన పరిస్థితి బాగా లేదని, సూసైడ్ చేసుకోవాలి అనుకున్నట్లు ఏడవటం మొదలు పెట్టాడు.



# “హను మాన్” ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ బజ్

**తెలంగాణ వీణ , సినిమా** :యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ చిత్రం “హను మాన్” కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం విడుదల అయ్యాక థియేటర్స్ లో సెన్సేషనల్ వసూళ్లు అందుకోగా ఇప్పుడు ఫైనల్ రన్ కి చేరుకుంటుంది. ఇక ఈ తర్వాత అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నది ఓటిటి రిలీజ్ కోసమే అని చెప్పాలి. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు ప్రముఖ సంస్థ జీ 5 సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.అయితే గత కొన్ని రోజులు రిలీజ్ పై బజ్ వినిపిస్తుండగా ఇప్పుడు మరో బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం హను మాన్ కేవలం కొన్ని భాషల్లోనే కాకుండా ఏకకాలంలో పాన్ ఇండియా భాషల్లో అయితే జీ 5 లో అందుబాటులో ఉంటుంది అని టాక్. అలాగే ఈ మార్చ్ 2 నుంచే వస్తుంది అని కూడా స్ట్రాంగ్ బజ్ ఉంది. మరి దీనిపై ఇంకా అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ భారీ చిత్రానికి గౌర హరీష్ సంగీతం అందించగా నిరంజన్ రెడ్డి నిర్మాణం వహించారు.




## “కల్కి 2898ఎడి” లో ఈ ప్లాన్ వర్కౌట్ అవుతుందా?

**తెలంగాణ వీణ , సినిమా** :పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ భారీ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ తో చేస్తున్న వరల్డ్ లెవెల్ చిత్రం “కల్కి 2898ఎడి” కూడా ఒకటి. అయితే ఈ చిత్రాన్ని గ్రాండ్ క్యాస్టింగ్ తో వేరే లెవెల్లో ప్లాన్ చేస్తుండగా లేటెస్ట్ గా వచ్చిన ఓ హింట్ అయితే కొన్ని ప్రశ్నలు రేకెత్తిస్తుంది. ఈ చిత్రంలో ప్రభాస్ పై ఓ సూపర్ మాస్ సాంగ్ ని ప్లాన్ చేస్తున్నారని టాక్ రాగా దీనిపై వామప్ కూడా చేస్తున్నట్టుగా ఓ బిట్ ట్యూన్ మేకర్స్ వినిపించారు. అయితే అసలు ఈ ప్లాన్ ఇలాంటి ఒక సినిమాలో వర్కౌట్ అవుతుందా అని ప్రభాస్ ఫ్యాన్స్ లో కూడా ఆసక్తికర ప్రశ్నగా మారింది. ఈ సినిమా వరల్డ్ లెవెల్ కాన్సెప్ట్ లో తెరకెక్కుతుంది అది కూడా కమర్షియల్ కి భిన్నంగా సై ఫై ఫాంటసీ డ్రామాగా వస్తుంది. ఈ తరహా సినిమాలో అలాంటి మాస్ సాంగ్ అంటే చిన్నపాటి టెన్షన్ నెలకొంది. మరి ఈ టెన్షన్ ని దర్శకుడు బీబీగ్ స్క్రీన్స్ పై ఎలా మెప్పించే విధంగా ప్రెజెంట్ చేస్తాడో చూడాలి.

